# వాయిస్ బ్లాగ్ సేవల్లోకి యుటివి ఇంటరాక్టివ్




గురువారం నాడు హైదరాబాద్‌లో యుటివి బ్లాగ్ సేవలను ఆరంభిస్తున్న ఇలియానా

**హైదరాబాద్:** యుటివి డిజిటల్ సబ్సిడరీ యుటివి ఇంటరాక్టివ్ వచ్చే 12 నెలల కాలంలో వాయిస్ బ్లాగ్ సేవల ద్వారా 1.5 నుంచి 2 కోట్ల మంది కస్టమర్లకు దగ్గరకావాలన్న లక్ష్యంతో ప్రణాళికలు రూపొందించిందని సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మనీష్ అగర్వాల్ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఎయిర్‌టెల్‌తో ఒప్పందం కుదుర్చుకుని ఈ సేవలను ఆరంభించామని, నాలుగైదు నెలల్లో 20 లక్షల మందికి సేవలందిస్తామని ఆయన వివరించారు. మిగతా టెలికం ఆపరేటర్లతో చర్చిస్తున్నామని తెలిపారు. యుటివి ఇంటరాక్టివ్ ఇప్పటివరకూ 20 మంది సెలబ్రిటీలను బ్రాండ్ అంబాసిడర్లుగా నియమించుకున్నామని, ఆంధ్రప్రదేశ్ కస్టమర్లకు దగ్గరయ్యేందుకు దక్షిణాది అగ్రనటి ఇలియానా డిక్రస్‌తో ఒప్పందం కుదుర్చుకున్నామని, ఇందులో భాగంగా వాయిస్ బ్లాగ్స్, వాయిస్ చాట్స్‌ను ఆమె నిర్వహించనుందని తెలిపారు. ఇందుకోసం మొబైల్ కస్టమర్లు నెలకు 10 రూపాయలు వెచ్చించాల్సి ఉంటుందని మనీష్ వివరించారు.